

మిడ్‌నైట్
ఛానెల్

# సస్య 'శ్యామలం'

## -పెద్దాడ మూర్తి

**1938 ఏప్రిల్ 2...**

**బ్రిటీష్ పరిపాలన...**

**స్వాతంత్ర్యం గురించి అప్పుడప్పుడే ఉద్యమాలు గ్రామాల్లోకి కూడా విస్తరిస్తున్నాయి.**

**శ్యామలాదేవికి దేశభక్తి లేదు...**

**దేశం గురించి అసలు సంబంధమే లేదు...**

**తనకి స్వేచ్ఛ కావాలి. తనలోని కోరికల్ని పది సంవత్సరాల నుంచి అణగదొక్కుతూ వస్తోంది...**

'చేవలేని భర్త మంచం అంతా!' ఉన్నాడన్నట్లుగా వందెకరాల ఆసామి, ఆరడుగుల ఎత్తున్న రామస్వామి ముప్ఫై ఏళ్ల వయసు, పదును దేలిన శరీరం, అవయవ పుష్టి వున్న శ్యామలాదేవిని మాత్రం సస్యశ్యామలం చేయలేక పోతున్నాడు. వందెకరాలు కట్నంగా యిచ్చి రామస్వామిని కొనుక్కున్న శ్యామలాదేవి తొలి రాత్రి రామస్వామి ప్రవర్తన చూసి విస్తుపోయింది...

ఆరడుగుల విగ్రహం పట్టెమంచం మీద కూర్చుని వుంటే సిగ్గుపడుతూ లోపలకి వెళ్లింది శ్యామలాదేవి. అరమోడ్పు కన్నులతో రామస్వామిని చూసింది. హుందాగా పట్టుపంచె, లాల్చీతో కూర్చుని వున్నాడు. అక్కడే నిలబడి పోయింది...

''దా... కూర్చో...'' అన్నాడు ఎటోచూస్తూ.

వచ్చి కూర్చుంది... అసలు తనవైపు కూడా చూడలేదు... అయిదడుగుల ఎనిమిది అంగుళాల ఎత్తు, ఆ ఎత్తుకి తగ్గ బలిష్టమైన వొళ్లు... నునుపయిన కాంతి...

సున్నిపిండి, గంధం మిశ్రమంతో స్నానం చేసొచ్చిన తన వంటి పరిమళం తనకే మత్తెక్కిస్తోంది...

'ఇతను కనీసం తనను తాకకపోగా, చూడటం లేదేంటీ...' అని మనసులోనే అనుకుంది.

''చూడూ... నాకు ఇలాంటి తంతులంటే చిరాకు... భార్యా భర్తలంటే ఇలా ఒకరి మీద ఒకరు దొర్లడం కాదు... జీవితాంతం నన్ను చూసుకోవాలి... నేను నిన్ను చూసుకోవాలి... మధ్యలో ఇలా పొర్లడాలూ, దొర్లడాలూ ఉండకూడదు'' అన్నాడు. పట్టులాల్చీ జేబులోంచి చుట్టతీసి వెలిగిస్తూ.

ఇంత అందమైన తొలిరాత్రిని ఇంత నీచంగా వర్ణించి నిర్వచించడంతో రామస్వామిమాటలకు దిమ్మ తిరిగి పోయింది శ్యామలా దేవి!

''చుట్ట ఆపండి... నాకు పడదు...'' అంది..

''సరే...'' అని పక్కన పడేశాడు.

'ఫర్వాలేదే... మాట వింటున్నాడు' అనుకుని మరుక్షణం ఆమె మనసులో ఒక ఆలోచన రూపు దిద్దుకుంది.

కట్నంగా ఇచ్చిన వంద ఎకరాలని తన పేరుతో రాయించుకుంటే... ఇక చిక్కే ఉండదు... అనుకుంది.

నెమ్మదిగా రామస్వామి దగ్గరకు వచ్చి అతని తొడ మీద చేయి వేసింది. నిర్లిప్తంగా ఆమెవైపు చూశాడు...

''ఏంటా చూపు...? మింగేసేలా?'' అంది.

''చెప్పానా.. నాకిలాంటివి ఇష్టం ఉండవనీ'' అన్నాడు...

''నా కిష్టం'' అంది పెంకిగా.

ఆమె కత్తిని ఇంకాస్త పైకి జరిపింది.

'చెయి తియ్..' అన్నాడు.

''తీసి ఎక్కడ పెట్టను?'' అని చెవిలో ఎక్కడ పెట్టాలో చెప్పింది.

''ఛీ.... ఛీ... దూరం జరుగు'' అన్నాడు.

శ్యామలా దేవి అహం దెబ్బతింది. అయినా తమాయించుకుంది.

''రేపు ఉదయం అమ్మలక్కలు మీరు విడిచిన పంచె చూస్తారు. వారికేం సమాధానం చెప్పాలి..'' అంది.

బిత్తరపోయాడు.

శ్యామలాదేవి విలాసంగా నవ్వుకుంది.

''నువ్వు ఏం చెప్తావు?'' అన్నాడు కంగారుగా...

''నేనేం చెప్తాను... చెయ్యి వేస్తే తీసేయని 'గయ్'మన్నాడు అంటాను'' అంది.

''వద్దు...'' అన్నాడు.

''సరే... చెప్పను.. నేను కోరిందల్లా మీరు చెయ్యాలి'' అంది.

''సరే!'' అన్నాడు.

నాలుగు నెలల్లో వందెకరాల తన పొలం తన పేరు మీదకు మారింది...!

కానీ తన కోరికల కొలిమిని చల్లార్చే మార్గం మాత్రం దొరకటం లేదు...

ఓరోజు స్నానానికి ముందు తన వంటికి నూనె పట్టిస్తోంది.. అప్పుడే రామస్వామి పొలం నుంచి వచ్చాడు.

''సమయానికి వచ్చారు.. కాస్త వళ్లు మీద నూనె రుద్దుదూ...'' అంది గోముగా.

రామస్వామి మాట్లాడకుండా చేతిలో గిన్నె తీసుకుని ఆమె వీపుమీద మర్ధన యాగం ప్రారంభించాడు.

ఆమె కోరికల అగ్నికి ఆ నూనె ఆజ్యం అయింది...

''ముందు కూడా...'' అంది.

రామస్వామి రోబోట్‌లా చేసుకెళ్లి పోతున్నాడు.

శ్యామలాదేవికి ఆ స్పర్శ గుడ్డిలో మెల్లగా అనిపించింది. ''తలుపేసి రండి'' అంది.


**రూ.2,50,000 విలువైన బహుమతులు గెలుపొందండి**

| | | |
|---|---|---|
| 5 | | |
| | 6 | |
| | | 7 |

| | | |
|---|---|---|
| 4 | 9 | 2 |
| 3 | 5 | 7 |
| 8 | 1 | 6 |

**ప్రత్యేక బహుమతి:**

హీరో హోండా మోటార్ సైకిళ్ళు లేదా చేతక్ స్కూటర్ లేదా కలర్ టి. వి.

**కన్సోలేషన్ బహుమతులు!**

పరస్పర లాభం పథకం క్రింద

కెమెరా, టూ-ఇన్-వన్ ట్రాన్సిస్టర్, శారీస్, చేతి గడియారాలు.

ఉదాహరణలో చూపినట్లుగా కాంపిటీషన్ పోస్ట్‌కార్డ్/ ఎన్వలప్/ ఇన్‌లాండ్ లెటర్ మీద 9 చదరాలు గీయండి మరియు 2 నుండి 10 వరకు గల అంకెలనుపయోగిస్తూ, అడ్డంగా, నిలువుగా మరియు ఏటవాలుగా ఎటుకూడినా మొత్తం 18 వచ్చేట్లు చూడండి. ఒక అంకె ఒకేసారి ఉపయోగించాలి. మీ ఎంట్రీలను ఆర్డినరీ మెయిల్ ద్వారా 10 రోజుల్లోగా పంపించండి. మొదట స్వీకరించిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చెయిన్ బహూకరించబడును.

**HERO ENTERPRISES (H-7)**

**VASUNDHARA, DELHI -110096**




## కమిట్ అయి వదిలేస్తానా?

**అతి తక్కువ కాలంలోనే అధికంగా పాపులర్ అయిన ప్రీతీజింటా దాదాపు ఓ డజను సినిమాల్ని తిప్పికొట్టింది. అదికూడా టాప్ బ్యానర్ సినిమాలట. 'ప్రీతీ మానియా'తో బాలీవుడ్ అంతా ఊగిపోతున్న క్షణంలో ప్రీతీ ఇలా ఎందుకు చేసిందబ్బా అంటున్నారు సినీజనం. 'నిజమే! ఎంతో గొప్ప బ్యానర్‌ల చిత్రాలన్నీ తిరస్కరించాను. ఈ నష్టమంతా నాదే. కారణం నేనే!' నా డైరీల్లో డేట్లు లేకపోయాయి. ముందు ఒప్పుకున్న వాటన్నింటినీ పూర్తి చేయాలి. ఇవికాక, గోవిందా, అనిల్ కపూర్‌లకు కూడా సైన్ చేసేశా! (?) మరి కమిట్ అయ్యాక సినిమాలని మధ్యలో వదిలేసి కొత్త వాటిని ఎలా అంగీకరించ గలను? అని బుంగమూతి పెట్టింది.**

తలుపేసి మళ్లీ వెనక్కి తిరిగిన రామ స్వామికి నగ్నంగా స్టూలు మీద కూర్చున్న శ్యామలాదేవి అపర రతీదేవిలా కనిపించింది.

తలవంచుకున్నాడు.

ఓ క్షణం శ్యామలాదేవికి మొగుణ్ణి చూస్తే జాలినిపించింది.

దగ్గరకెళ్లి ''వంటికి నూనె పట్టండి'' అంది.

రామస్వామి వేళ్లు అచేతనంగా ఆమె వంటిమీద కదుల్తుంటే శ్యామలాదేవికి మత్తుగా ఉంది. ఆరోజు నుంచి రామస్వామి నెలలో నాలుగుసార్లు ఇలా 'నూనె మర్ధన కార్యక్రమం' చేపట్టాడు.

ఓరోజు రామస్వామి ఒక బ్రిటీష్ ఉద్యోగిని తీసుకొచ్చాడు. రామస్వామి కంటే ఇంకా గుప్పెడున్నాడు. కాని అతని వయసు ఇరవై అయిదేనట...! వారి దేశం వాళ్లంతా ఇంతేనేమో అనుకుంది.

వారి పొలంలో ఖాళీ స్థలంలో వీళ్లు గుడారాలు వేసుకుంటారట... నెల రోజుల తరువాత 'క్యాంప్' ముగుస్తుంది. వెళ్లి పోతారట. పదిహేను వేలు ఇస్తారట – ఇదీ అతను వచ్చిన సారాంశం.

శ్యామలాదేవి గుంభనంగా 'సరే' అంది.

అడ్వాన్స్ ఇవ్వబోయాడు. ''వొద్దు... నేనే ఈ రోజు సాయంత్రం అక్కడకు వస్తాను.. అప్పుడు మాట్లాడుకుందాం'' అంది.

బ్రిటీష్ కుర్రాడు ఈ 'కంట్రీ బ్యూటీ'ని తన నీలికళ్లతో 'తినేసేలా' చూస్తున్నాడు.

శ్యామలాదేవికి ఒక పరిష్కారం దొరికినట్లయింది.

ఆరోజు సున్నిపిండి, గంధం మిశ్రమంతో స్నానం చేసింది. తలనిండా పూలు తరుమింది... వెనక బొత్తెడు విడిచి వున్న జాకెట్ వేసుకుని వెనక్కి తిరిగి తన వీపుని చూసుకుని గర్వంగా నవ్వుకుంది.

మన దేశానికి సంబంధించని మనిషి గుడారానికి వెళ్తే ఏమవుతుందో? అని ఓ క్షణం ఆలోచించింది.. 'ఫర్లేదు... ఏదో ఒక మిష చెప్పవచ్చు.... గూఢచారిగ పనిచేస్తున్నానని చెప్పవచ్చు' అనుకుంది.

ఎర్రచీర, నల్లజాకెట్టు.. 'బాడీ' వేసుకోలేదు. పైట చాటున సగం 'గుండెలు,' జాకెట్‌కూ చీరకూ నడుమ వున్న వొంపు, నున్నగా వున్న వీపు కొబ్బరాకుల మీద వెన్నెల పరావర్తనం చెందుతున్నట్లుగా మెరుస్తున్నాయి.

నెమ్మదిగా గుర్రబ్బండి ఎక్కి పొలం వైపునకి వెళ్లమని చెప్పింది.

తెల్ల గుర్రం.. పొలం వైపు పరుగెడుతోంది. వెన్నెల అప్పుడే ప్రారంభం అయింది... తెల్ల గుర్రాన్ని చూస్తే తెల్లటి బ్రిటీష్ కుర్రాడు శ్యామలాదేవి మదిని తొలుస్తున్నాడు.

గుర్రపు బండి గుడారం ముందు ఆగింది. గుడారం బయట చితుకులతో వేసిన చలిమంట వద్ద కుర్చీలో కూర్చుని విలాసంగా సిగార్ తాగుతున్నాడు ఆ కుర్రాడు.

మదన మోహినిలా నడుచుకుంటూ అతడి దగ్గరకు వెళ్లింది శ్యామాలాదేవి. ఈమెని చూడగానే ఆ కుర్రాడు లేచి నించున్నాడు. నవ్వింది శ్యామల. అతనూ నవ్వాడు.

మరో కుర్చీ వచ్చింది. ఇద్దరూ కూర్చున్నారు.

టీపాయ్ మీదున్న ఎర్రటి ద్రవం మరో గ్లాసులో పోసి శ్యామలా దేవికి అందించాడు.

''ఏంటిది?'' అన్నట్లుగా చూసింది.

''రమ్.. హోవిట్...'' అన్నాడు.

రుచి చూసింది.

కొంచెం వగరుగా వున్నా అందులో ఏదో గమ్మత్తుగా అనిపించింది.

ఇంగ్లీషులో అతనేదో మాట్లాడుతున్నాడు. వినపడటం లేదు శ్యామలాదేవికి. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విరహోత్కంఠితలా వుంది.

అతను లేచి శ్యామలాదేవి కూర్చున్న కుర్చీకి వెనుకగా వచ్చి నిలుచున్నాడు. భుజం మీద చేయి వేశాడు. జివ్వుమంది శ్యామలాదేవికి.

రెండు భుజాల మీద చేతులు వేసి వాటిని క్రమంగా ఆమె చుబుకం మీదకు తీసుకువచ్చి అలానే ఆమె తలపైకెత్తాడు. అవి చేతుల్లా అనిపించలేదు. సెగల్లా అనిపించాయి. ఆమె పెదవుల మీద చూపుడు వేలితో సుతారంగా రాశాడు. ఇక ఆగలేక లేచి నిలబడింది శ్యామలాదేవి. ఇద్దరూ అభిముఖ మయ్యారు.

ఆమె వదనాన్ని తన చేతుల్లో ఇముడ్చుకుని పెదవుల మీద గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు. సుదీర్ఘమైన ముద్దు అది. అతని చేతులు ఆమె శరీరాన్ని ఆబగా తడుముతున్నాయి. ఎక్కడెక్కడో అతని చేతి వేళ్లు నర్తిస్తూ వుంటే కుబుసం విడిచిన ఆడనాగే అయింది శ్యామల.

కౌగిలింతల్లో కాగిపోతున్నట్లుగా ఉంది.

ఆమెని అలా కౌగిలించుకునే గుడారం లోనికి తీసుకెళ్లాడు. అక్కడ వున్న బెడ్‌మీద ఆమెని పడేశాడు. ఆ కదిలకకు పైట జారిపోగానే పూర్ణకుంభాల్లా స్వాగతమిచ్చాయి ఆమె పరువాలు. వాటిని చూడగానే తట్టుకోలేక ఒక్క ఊపున జాకెట్ గుండీలు విప్పాలని ప్రయత్నించి సాధ్యం కాక 'ఫట్' మంటూ తెంపేశాడు.

ఆ క్షణం ఆమె యవ్వనం పగ్గాలు వదిలిన జవనాశ్వమే అయింది.

పచ్చటి మేని ఛాయ ఆమెది!

అందంలోనూ శృతి చేయని రతివీణ తను. గాఢంగా అతణ్ణి కౌగిలించుకుంది. అతని ముఖం ఆమె పరువాల నడుమ ఉక్కిరి బిక్కిరి అయింది. పదేపదే వాటిని ముద్దాడుతున్నాడు. పరవశించి పోతోంది శ్యామల. తమ ఉనికికి భంగం కలగబోతోందని గ్రహించి ఈ హడావిడిలో దుస్తులు ఎక్కడికో తప్పుకున్నాయి. రెండు నగ్న దేహాల మీద కిటికీలోని వెన్నెల కిరణం ఒకటి ఏటవాలుగా పడి మెరుస్తోంది.

విచ్చుకున్న పుష్పగుచ్ఛంలా ఆమె వుంటే విచ్చుకత్తిలా అతను ఆమె యవ్వన సంపదను కొల్లగొడుతున్నాడు. ఆమె దేహాన్ని ఆక్రమిస్తున్నాడు. ఒకసారి కాదు... ఆ రాత్రి కన్ను మూత పడకుండానే ఇద్దరికీ తెల్లవారింది.

❀❀❀

గుడారం ముందునుంచి గుర్రపు బండి ఇక రామస్వామి ఇంటికి వెళ్లలేదు. శ్యామలా దేవి ఆ మరుసటి రోజునుంచీ కనిపించక పోవడంతో ' ఊర్లో కొన్నాళ్లు అందరూ మాట్లాడుకుని తరువాత మరిచిపోయారు.

ఇప్పుడు రామస్వామి ఇంట్లో మరొక యువతి విరహంతో కాగిపోతోంది. ఆమె..... అతడి రెండో భార్య..!!